విద్యుత్ ఉద్యోగుల సమ్మె విరమణ

చింతలపూడి : విద్యుత్ ఉద్యోగుల జెఎసితో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం కావడంతో ఈనెల 10వ తేదీ నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మెను విరమించినట్లు విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి డివిజన్ కన్వీనర్ కోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతనెల 27న విద్యుత్ ఉద్యోగుల జెఎసి కార్యాచరణ చేపట్టిందని, అందులో భాగంగా జెఎసి రాష్ట్ర నాయకులు సమస్యల పరిష్కారానికి పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదన్నారు. ఈ నేపథ్యంలో నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారన్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించడంతో సమ్మె విరమించామన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగులకు డైరెక్ట్ పేమెంట్, పనికి తగిన సమాన వేతనం ఇవ్వాలని కోరారు. జెఎల్ఎం గ్రేడ్-2 ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు భర్తీ చేయాలని, పెండింగ్ డిఎ చెల్లించాలని, కొత్త జిల్లాలో కొత్త పోస్టులు భర్తీ చేయాలని, పని ఒత్తిడి తగ్గించాలని కోరారు.

కళ్లలో కల్లోలం..!

ఉమ్మడి జిల్లాలో విజృంభిస్తున్న కళ్ల కలక బాధితుల్లో అత్యధికం చిన్నారులే
రోజురోజుకీ పెరుగుతున్న బాధితులు

ప్రజాశక్తి - భీమవరం

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కళ్ల కలక విజృంభిస్తోంది. ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే లక్షణం ఉండటంతో గంటల వ్యవధిలో బాధితుల సంఖ్య పెరుగుతోంది. హాస్టళ్లు, స్కూళ్లలో కళ్ల కలక బారిన పడిన చిన్నారుల సంఖ్య పెరుగుతోంది. వాతావరణంలో మార్పులు, రసాయనాలు, వాహనాల పొగ, సౌందర్య ఉత్పత్తుల వాడకం, దుమ్ము, ధూళి, పెంపుడు జంతువులు, పుప్పొడి వల్ల కళ్ల కలక వస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఈ వ్యాధి బారిన పడుతున్న వారిలో చిన్నారులే అత్యధికం. జిల్లాలో అనేక పాఠశాలల్లోని చిన్నారులు ఈ వ్యాధి బారినపడ్డారు. కళ్ల కలక బాధితుల సంఖ్య పెరగడంతో ప్రభుత్వాస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. దీంతో ఒపి సంఖ్య కూడా గణనీయంగా నమోదవుతుందని వైద్యులు చెబుతున్నారు. జిల్లాలో పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా అందరూ వ్యాధి బారిన పడుతున్నారు. పాఠశాలల్లో ఒకరి నుంచి మరొకరికి వ్యాధి సోకుతుంది. అలా వారి తల్లిదండ్రులకు వ్యాపిస్తోంది. ఈ వ్యాధితో ప్రభుత్వ ఉద్యోగులు సైతం సెలవులు పెడుతున్న పరిస్థితి ఉంది. బాధితుల్లో ఎక్కువ మంది ఔషధ దుకాణాల్లో దొరికే చుక్కల మందు వినియోగిస్తున్నారు. కొద్ది రోజులుగా ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని అన్ని ప్రాంతాల్లో దీని ప్రభావం కన్పిస్తోంది. ఇది సోకితే కళ్లలో మంట, దురదతోపాటు కళ్ల చుట్టూ వాపు వస్తోంది. చిన్న పిల్లలు కళ్లను నలపడం వల్ల లోపలి భాగంలో తెల్లటి పొర, వెనుక భాగంలో ఉండే కంజంక్టైవా దెబ్బతినే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందాలని నిపుణులు సూచిస్తున్నారు. అయితే గతంతో పోలిస్తే కళ్ల కలకలు గణనీయంగా పెరిగాయని వైద్యులు చెబుతున్నారు. వాతావరణంలో మార్పులు బ్యాక్టీరియా రసాయనాల వంటి కారణాలతో ఇది మరింత వ్యాప్తి చెందుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే భయపడాల్సిన అవసరం ఏమీ లేదని నాలుగు రోజుల్లో తగ్గిపోతుందని వైద్యులు సూచిస్తున్నారు.

కళ్ల కలక అంటే ఏమిటి?

కంటి గుడ్డు చుట్టూ ఉండే తెల్లని పొర, కంటి రెప్పల వెనుక ఉండే పొరను కండెటైవా అంటారు. కళ్లు తెరచి ఉండటంతో దుమ్ము ధూళి, వేడి, చలి, నీళ్ల ఏదైనా ప్రభావం చూపించొచ్చు. దీంతో ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. దానినే కళ్ల కలక అంటారు.

కళ్ల కలక ప్రమాదకరమా.. ఎవరికి.. ఎందుకు..?

మామూలుగా బ్యాక్టీరియా ద్వారా సంక్రమించిన కళ్ల కలక వారం రోజుల్లో తగ్గిపోతుంది. అయితే వైరస్ వల్ల సంక్రమించింది మూడు వారాల వరకు ఉంటుంది. నెలల పిల్లలకు లేదా రోజుల పసి పిల్లలకు ఇది కొంచెం ప్రమాదకరం. కళ్లకలక లేదా కంజక్టివైటిస్ ముదిరి తెల్లకన్ను గుడ్డు పక్కన ఉండే నల్ల గుడ్డు (కార్నియా) మీద ప్రోటీన్ కెరటయిటిస్ గా మారి అది తగ్గిన చిన్న లేదా పెద్దగా తెల్ల మచ్చలు ఏర్పడతాయి దీనినే కార్నియల్ స్కార్స్ అంటారు. దీని ద్వారా చూపు మందగిస్తుంది. కొందరిలో ఈ కార్నియా పూర్తిగా అల్సర్ (తెల్లటి మచ్చ) అయ్యి చిన్న రంధ్రం ఏర్పడి పూర్తిగా చూపు పోయే ప్రమాదం ఉంది.

కళ్ల కలక లక్షణాలు

కన్ను ఎర్రగా మారడం, కంటి నుండి నీరు కారడం, కంటి రెప్పలు వాపు లేదా ఉబ్బిపోవడం. నిద్రపోయినప్పుడు కళ్ల రెప్పలు అంటుకుపోవడం. కంటి నుండి పుసి రావడం. కంటి నొప్పి, దురద, మంట వంటి లక్షణాలు ఉంటే కళ్ల కలక వచ్చినట్లు నిర్ధారించుకోవాలి.

కళ్ల కలకకు చికిత్స ఇలా

కళ్ల కలక వస్తే ఆందోళనకు గురికాకుండా చికిత్స చేయించుకోవచ్చు. మార్కెట్లో కూడా ఈ కళ్ల కలకకు సంబంధించి అనేక మందులు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా కళ్ల కలక వచ్చినవారు యాంటీ బయోటిక్ ఐ డ్రాప్స్, లూబ్రికేటింగ్ ఐ డ్రాప్స్, అరుదైన పరిస్థితుల్లో పెయిన్ కిల్లర్స్ వాడాల్సి ఉంటుంది.

కళ్ల కలక సాధారణ కంటి జబ్బు

సిహెచ్.వి.రంగనాయుడు, పిహెచ్‌సి వైద్యులు, పాలకోడేరు

కళ్ల కలక అనేది చాలా సాధారణ కంటి జబ్బు. అయినా మొదట్లోనే దానిని నివారించుకోవాలి. పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేకున్నా తగు జాగ్రత్తలు పాటిస్తూ కళ్లను మంచి నీటితో శుభ్రపర్చుకుంటూ ఉంటే అరికట్టొచ్చు. పరిస్థితి తీవ్రతను బట్టి కంటి వైద్యులను సంప్రదించాలి. మండలంలోని అన్ని పిహెచ్‌సిలు, సబ్ సెంటర్లలో ఐ డ్రాప్స్ అత్యధిక మోతాదులో అందుబాటులో ఉన్నాయి. మూడు, నాలుగు రోజుల్లో తగ్గిపోయే కళ్ల కలక పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా చిన్నారులు, విద్యార్థులు తగు జాగ్రత్తలు పాటించాలి.

జాగ్రత్తలు తీసుకోండిలా

మన పరిసరాల్లో (కార్యాలయాలు, స్కూళ్లు, కాలేజీలు, ఆసుపత్రులు, వాణిజ్య సంస్థలు) ఎవరికైనా కళ్ల కలక సోకితే వారికి కొంచెం దూరంగా ఉండటం తప్పనిసరి. వారు వాడిన వస్తువులు టవల్స్, సబ్బులు వంటివి తాకరాదు. పొరపాటున ముట్టుకున్నా తరచూ నీటితో చేతులను శుభ్రపర్చుకుంటూ ఉండాలి. కళ్ల కలక వస్తే కళ్లద్దాలు వాడటం చాలా అవసరం.

ఆందోళన చేస్తున్న నాయకులు

కార్పొరేట్ల లూటీ నుండి దేశాన్ని కాపాడండి

క్విట్ ఇండియా డే సందర్భంగా ఏలూరులో నిరసన
మోడీ ప్రభుత్వ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై ఉద్యమం తీవ్రతరం
సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ నాయకులు

ప్రజాశక్తి - ఏలూరుఅర్బన్

క్విట్ కార్పొరేట్.. సేవ్ ఇండియా, సేవ్ అగ్రికల్చర్ అంటూ క్విట్ ఇండియా డే సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యాన రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు నగరంలో నిరసించారు. కార్పొరేట్ల లూటీ నుండి దేశాన్ని కాపాడండి అంటూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వ రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ స్థానిక జ్యూట్‌మిల్ సెంటర్‌లో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు, ఎపి రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, బికెఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహనరావు, సిఐటియు జిల్లా నాయకులు పి.కిషోర్, ఎఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు డి.రంగనాథ్, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, ఏఐటియుసి జిల్లా నాయకులు కె.కృష్ణమాచార్యులు మాట్లాడారు. 1942 ఆగస్టు 9న స్వాతంత్ర్యోద్యమంలో ఉత్సాహం.. ఉత్తేజాన్నిచ్చిన క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్మిక, కర్షక ఐక్యతతో దేశాన్ని లూటీ చేస్తున్న కార్పొరేట్లకు వ్యతిరేకంగా క్విట్ కార్పొరేట్ నినాదంతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు దేశ సంపదను చౌకగా కట్టబెడుతూ ప్రజలపై భారాలు వేస్తోందని విమర్శించారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ కంపెనీలకు రైటాఫ్ పేరుతో రూ.12 లక్షల కోట్లు రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. వ్యవసాయ నష్టాలతో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు మాత్రం రుణమాఫీ చేయలేదన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అంబానీ, అదానీలకు ధారాదత్తం చేస్తోందని విమర్శించారు. మళ్లీ వ్యవసాయాన్ని కార్పొరేట్ల పరం చేయాలని కుట్ర చేస్తోందన్నారు. కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తోందని అన్నారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమ సందర్భంగా లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని చెప్పారు. ఇప్పటికైనా రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల రుణాలు ఒకదఫా మాఫీ చేయాలని కోరారు. సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేసి వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగింపు ఆపాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు పటిష్టంగా ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నేతలు బద్దా వెంకట్రావు, యర్రా శ్రీనివాసరావు, ఎఐటియుసి నాయకులు పుప్పాల కన్నబాబు, చేబ్రోలు రత్నబాబు, సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పి.ఆదిశేషు, ఎపి రైతుసంఘం నాయకులు సున్నా వెంకట్రావు, గండి రాజు, వాడపల్లి రామారావు, ఆయా సంఘాల నాయకులు పి.వీరునాయుడు, పోలా భాస్కర్, ఎం.రాము, ఆర్.నూకరాజు, కొసూరి చంద్రకాంతమ్మ, ఆంక రామ్మోహన్, గేదెల నాగేశ్వరరావు, పి.పెంటయ్య, బైరెడ్డి లక్ష్మణరావు, బుగ్గల ప్రభాకర్, దువ్వూరి సుబ్బారావు, ఎస్.అప్పారావు, జి.వెంకటరమణ, వాడపల్లి రామారావు, పల్లె గంగరాజు, బండి నాగేశ్వరరావు, ఎస్.సోమేశ్వరరావు, కె.భాస్కర్, జి.ఈశ్వరరావు, ఎం.ఇస్సాక్, ఎస్.సత్యనారాయణ పాల్గొన్నారు.

949 జంటలకు కళ్యాణమస్తు, షాదీ తోఫా

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా కింద 949 జంటలకు రూ.7.41 కోట్ల ఆర్థిక సహాయం విడుదలైందని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. కళ్యాణమస్తు, షాదీతోఫా కింద 2023 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో రాష్ట్రంలో వివాహం చేసుకున్న 18,883 జంటలకు రూ.141.60 కోట్ల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని సిఎం జగన్ తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి బుధవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఏలూరు కలెక్టరేట్ నుంచి వర్చువల్ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, నగరమేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, రాష్ట్ర సాహిత్య అకాడమీ ఛైర్మన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ జయప్రకాష్, బిసి కార్పొరేషన్ ఇడి పువ్వుల, బిసి సంక్షేమ అధికారి నాగరాణి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎస్.ఎస్.కృపావరం, పలువురు లబ్ధిదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు డెమో చెక్కును అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కళ్యాణమస్తు, షాదీతోఫా కింద 454 బిసి జంటలకు రూ.2.36 కోట్లు, 410 ఎస్‌సి జంటలకు రూ.4.16 కోట్లు, 61 ఎస్‌టి జంటలకు రూ.62.40 లక్షలు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు చెందిన మూడు జంటలకు రూ.1.20 లక్షలు, ఏడు విభిన్నాంగుల జంటలకు రూ.10.50 లక్షలు, 14 మైనార్టీ జంటలకు రూ.14 లక్షలు మంజూరు చేశారన్నారు.

ఈ సొమ్మును వధువుల తల్లుల ఖాతాలో జమ అయిందన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో 203 జంటలకు రూ.1.73 కోట్లు, దెందులూరులో 129 జంటలకు రూ.99.80 లక్షలు, ఏలూరులో వంద జంటలకు రూ.69 లక్షలు, గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలంలో 41 జంటలకు రూ.34.70లక్షలు, కైకలూరులో నియోజకవర్గంలో 111 జంటలకు రూ.74.90 లక్షలు, నూజివీడులో 164 జంటలకు రూ.1.28 కోట్లు, పోలవరంలో 119 జంటలకు రూ. 1.04 కోట్లు, ఉంగుటూరులో 82 జంటలకు రూ.57.10 లక్షలు మంజూరయ్యాయన్నారు.

మణిపూర్‌లో అరాచకాలపై నిరసన

ప్రజాశక్తి - టి.నరసాపురం

మణిపూర్‌లో అరాచకాలకు ప్రధాని మోడీ పూర్తిబాధ్యత వహించాలని, అక్కడ శాంతిని నెలకొల్పాలని కోరుతూ మహిళా సంఘం మండల నాయకురాలు మడకం కుమారి ఆధ్వర్యంలో ఎస్ఆర్ నగర్, టి.నరసాపురం గ్రామస్తులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అనుమోలు మురళీ, వగ్గాల లక్ష్మి పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు సహకరించండి

ఏలూరు:జిల్లాలో చేపట్టిన ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు అన్నిరాజకీయపార్టీలు సహకరించాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం ఇంటింటికి ఓటర్ల జాబితా సర్వేపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణను పూర్తి పారదర్శకతతో సవరణ చేయాలన్నారు. ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన 44 శాతం పూర్తి చేశామని, ఈనెల 21వ తేదీలోగా నూరు శాతం పూర్తి చేస్తామన్నారు. 5,60,329 ఇళ్లకు 2,47,171 ఇళ్లను సర్వే చేశామన్నారు. వీటిలో 4319 మంది ఓటర్లు కొత్తగా నమోదుకు గుర్తించామని, 444 డూప్లికేట్ ఓట్లు, 3298 మరణించిన వారి ఓట్లుగా గుర్తించామన్నారు. 871 మంది శాశ్వతంగా ఆ ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి వలస వెళ్లినట్లు, ఫారం-8 ద్వారా 8408 జాబితాలో మార్పులు చేసేందుకు అందాయన్నారు. 2464 మంది గతంలో ఉన్న శాసనసభ నియోజకవర్గం నుండి వేరే నియోజకవర్గానికి మారినట్లు గుర్తించామన్నారు.

ఘనంగా ఆదివాసీ దినోత్సవం

ఐటిడిఎలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, గిరిజన ఉత్పత్తుల స్టాల్స్

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని కెఆర్‌పురం ఐటిడిఎలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు, ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజ, ఐటిడిఎ పరిధిలోని ఉన్నతాధికారులు, గిరిజన నాయకులు, గిరిజనులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను పిఒ ఎం.సూర్యతేజ ఎగరవేశారు. వివిధ రకాల గిరిజన ఉత్పత్తుల స్టాల్స్ ఆదివాసీ దినోత్సవానికి ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గిరిజన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ బాలరాజు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం గిరిజన అభివృద్ధికి కట్టుబడి ఉందని, వివిధ పథకాల ద్వారా గిరిజన అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. గిరిజన సంఘం నాయకులు మొడియం శ్రీనివాస్, కె.మధు మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం పోరాడిన అమరులకు నివాళులర్పించారు. వారి ఉద్యమ ఫలితంగానే నేడు గిరిజనులకు అనేక చట్టాలు రూపొందించారన్నారు. నేడు గిరిజనులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, గిరిజన చట్టాలు తెలియని అధికారులు ఐటిడిఎలో పనిచే స్తున్నారని, అలాంటి ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. నాలుగేళ్లుగా ఐటిడిఎ పిఒగా ఐఎఎస్ స్థాయి అధికారి లేకపోవడం వల్ల గిరిజన అభివృద్ధి కుంటుపడిందని, ప్రస్తుతం ప్రభుత్వం నియమించడం సంతోషదాయ కమన్నారు. ఇక మీదట అభివృద్ధి జరుగుతుందని ఆశ పడుతున్నామన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంఘ నాయకులు, గిరిజనులు ప్ల కార్డులతో ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి బొజ్జి, బుట్టాయగూడెం ఎంపిపి కారం శాంతి, జెడ్‌పిటిసి సభ్యులు మొడియం రామతులసి, సర్పంచులు ఎంపిటిసిలు గిరిజన సంఘం నాయకులు, గిరిజనులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సిపిఐఎంఎల్ ప్రజాపంథ మండల కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. జాతీయ రహదారిపై ఆదివాసీలతో ప్రదర్శన నిర్వహించారు. ఆదివాసీ చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. స్వయం పరిపాలన హక్కు కల్పించాలని, 1/70, పిసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, జిఒ 3ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కట్టం ముత్యాలరావు, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డల ముత్యాలరావు, నార్లవరం ఎంపిటిసి కట్టం రత్తమ్మ, నార్లవరం సర్పంచి మడివి రంగమ్మ, తిరుమ లాపురం సర్పంచి సోడే విజయ పాల్గొన్నారు.

పోలవరం : ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని మండలంలోని పోలవరం, సింగన్నపల్లి, పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పోలవరం ప్రజాసంఘాల కార్యాలయం వద్ద మొడియం గంగాదేవి, మండల కార్యదర్శి బొరగం భూచంద్రరావు జెండా ఆవిష్కరించారు. సిపిఎం మండల కార్యదర్శి బొరగం భూచంద్రరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్, గంటన్నదొర, మల్లుదొర తదితర యోధుల పోరాట ఫలితంగా గిరిజనులకు అనేక రక్షణ చట్టాలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎస్.సాయికృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శులు మడివి చలపతిరావు, గిరిజన సంఘం నాయకులు, జోకురి రామకృష్ణ, తామ బాలరాజు, కుంజం ఊలమ్మ, సిహెచ్.కుమార్, కె.శ్రీరామ్, బి.శివ, జి.గణేష్, బి.రాజేష్ పాల్గొన్నారు

గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి గిరిజనుడిపైనా ఉందని ఐటిడిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ గంగు అనిల్ కుమార్ అన్నారు. బుధవారం ఎల్లండిపేట సమీపంలో ఉన్న కోండ్రుకోట పునరావాస కాలనీలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసీ జెండా ఆవిష్కరించారు. గిరిజన సాంప్రదాయ నృత్యకార్యక్రమాలు నిర్వహించారు.

చింతలపూడి : రాజ్యాధికారం కోసం ఆదివాసీలు ఐక్యంగా పోరాడాలని ఆదివాసీ నాయకపోడు రాష్ట్ర అధ్యక్షులు అప్పిరెడ్డి నాగు పిలుపునిచ్చారు. యర్రగుంటపల్లిలో బుధవారం ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు కాశిన లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు బేతం హనుమంతరావు, బుచ్చిరాజు, రాజా, ఎంప్లాయిస్ యూనియన్ అప్పిరెడ్డి రాము, వెంకటలక్ష్మి, ఎం.రాములు, రాఘవరావు పాల్గొన్నారు.

ఐటిడిఎలో జరిగిన వేడుకలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బాలరాజు

గిరిజన మహిళల నృత్యప్రదర్శన

జీలుగుమిల్లిలో..

ఆదివాసీలను మోసగిస్తున్న పాలకవర్గాలు

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

ఆదివాసీ దినోత్సవాన్ని పోరాటాల దినంగా నిర్వహించాలని, ఆదివాసీలను మభ్యపెట్టేందుకు పాలకవర్గాలు నిర్వహించే సభలను బహిష్కరించాలని సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి టి.సుధాకర్ పిలుపునిచ్చారు. బుధవారం అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సురేష్ అధ్యక్షతన జరిగిన ఆదివాసి దినోత్సవ పోరాట సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి టి.సుధాకర్, రైతు కూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోరండ్ల శ్రీనివాస్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు ఎస్.రామ్మోహన్ మాట్లాడారు. దేశంలో ఆదివాసీలపై తీవ్రమైన హింస, మరణకాండ జరుగుతుందన్నారు. మణిపూర్‌లో ఆదివాసీ మహిళలపై హత్యలు, అత్యాచారాలు, దాడులు దారుణమన్నారు. గిరిజనుల కోసం తెచ్చిన 1/70 చట్టాన్ని, పీసా, 2006 అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రజలు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ సభలో ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు కారం రాఘవ, పివైఎల్ డివిజన్ నాయకులు కె.పోతురెడ్డి, తగరం బాబూరావు, పిఒడబ్ల్యూ నాయకులు వెట్టి భారతి, కె.లత, అలివేరు సర్పంచి కారం లక్ష్మీ, పులిరామన్నగూడెం సర్పంచి మడి శ్రీరాములు, ముంజులూరు సర్పంచి ముక్కారెడ్డి, గెడ్డపల్లి సర్పంచి సుంద్రు శారద, అంతర్వేది గూడెం ఎంపిటిసి కొవ్వాసు గోవిందరాజు, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు భూషణం మాట్లాడారు. అనంతరం ఆదివాసీ దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. కన్నాపురంసెంటర్‌లో అరుణోదయ కళాకారులతో కళారూపాలు ప్రదర్శించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

'పోలవరం' భద్రతకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం ప్రాజెక్టు భద్రత కోసం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఎపి ఎస్‌పిఎఫ్ కమాండెంట్ డాక్టర్ కొండా నరసింహారావు అన్నారు. బుధవారం ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన ఆయనకు ఎపి ఎస్‌పిఎఫ్ ప్రాజెక్ట్ సిఐ విజయ్‌కుమార్ స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలవరం ప్రాజెక్టులో స్పిల్ వ్యూ, గైడ్ బండ్, ఎగువ, దిగువ కాపర్ డ్యాములు, పవర్ హౌస్ ప్రాంతాలను, ఆయా ప్రాంతాల్లో పోలీస్ బలగాల భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం పోలవరం ప్రాజెక్టు కార్యాలయంలో ఎపి ఎస్‌పిఎఫ్ పోలీసులతో పోలవరం ప్రాజెక్టు భద్రత చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విజయవాడ నుండి రాజమహేంద్రవరం బదిలీపై వచ్చినట్లు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి పోలవరం ప్రాజెక్టు సందర్శించానన్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, కృష్ణాజిల్లా పోలవరం వరకూ తన పరిధి విస్తరించి ఉందన్నారు. ఆ ప్రాంతాల పరిధిలో ఎంఎల్ఎల ప్రత్యేక భద్రత కోసం రాజమండ్రి ఒఎన్‌జిసి రిలయన్స్ విజయవాడ దుర్గమ్మ ఆలయం, విశాఖపట్నం రెయిన్ బో ప్రాంతాలలో పని చేస్తున్న ఎపి ప్రత్యేక భద్రత పోలీస్ విభాగాలు తన పరిధిలోనే ఉన్నాయన్నారు. ప్రాజెక్టు గుత్తేదారులతో, జలవనరులశాఖ అధికారులతో మాట్లాడారు. ప్రాజెక్టులో 44 మంది తమ భద్రతా సిబ్బంది 24 రకాల విధులు నిర్వహిస్తున్నారని, వారితో సమీక్షించి వారి బాధ్యతలు, వారు తీసుకోవాల్సిన చర్యల గురించి తగు సూచనలు చేశారు. పోలవరం ప్రాజెక్టులో భద్రతా బలగాల విధులపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఇన్‌స్పెక్టర్ విజయకుమార్, ఎస్ఐ ఎస్.మల్లేశ్వరరావు, ఎఎస్ఐలు కె.శ్రీనివాసరావు, సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్స్ కె.శ్రీనివాసరావు, పురుషోత్తం, పంతాడ రాజశేఖర్, కానిస్టేబుల్స్ లోవ రాజు, సురేష్, సిహెచ్.చిన్నిబాబు ఉన్నారు.

పోలీసు అధికారులతో మాట్లాడుతున్న నరసింహారావు

సాగునీటి కోసం రైతుల రాస్తారోకో

ప్రజాశక్తి - ఏలూరుటౌన్

సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయంటూ ఎపి రైతు సంఘం, కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో కైకలూరు రోడ్‌లోని మాదేపల్లి సెంటర్‌లో రైతులు, కౌలు రైతులు రాస్తారోకో నిర్వహించారు. పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించు కోవడం లేదంటూ అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీరందించి పంటలు కాపాడాలంటూ నినాదాలు చేశారు. రైతులు రాస్తారోకోతో ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ వారంరోజులుగా సక్రమంగా సాగునీరు అందకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదేపల్లి, కాట్లంపూడి, లింగారావు గూడెం, జాలిపూడి, చాటపర్రు, వెంకటాపురం పరిధిలో సాగునీరు అందడం లేదని చెప్పారు. ఎకరాకు రూ.15 వేలకుపైగా అప్పులు చేసి పెట్టుబడి పెడితే సాగునీరు లేక భూములు బీటలు వారి ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా కృష్ణ కాలువలోకి సాగునీరు తీసుకురావాలని కోరారు. రైతులకు సాగునీరందించి పంటలు కాపాడకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాడవల్లి రామారావు, బైరెడ్డి లక్ష్మణరావు, తిరుపతి రంగారావు, పైడిపాటి భాస్కరరావు, కూచిపూడి మోహనరావు, బుగ్గల సుబ్రమణ్యం, రైతులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న రైతులు, నాయకులు

12న శ్రామిక మహిళల జిల్లా సదస్సు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

జిల్లాలో వివిధ రంగాలలో పనిచేస్తున్న శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 12వ తేదీన ఏలూరులో శ్రామిక మహిళల జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ కె.విజయలక్ష్మి ప్రకటనలో తెలిపారు. అనేక రంగాల్లో శ్రామిక మహిళలు, ఉద్యోగులు పురుషులతో సమానంగా పని చేస్తున్నప్పటికీ అనేక విషయాలలో వివక్షత ఎదుర్కొంటున్నారని తెలిపారు. శ్రామిక మహిళలకు సమాన పనికి సమాన వేతనం అందడం లేన్నారు. లైంగిక వేధింపులు ఆపాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు అమలు చేయాలని కోరారు. వారిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలివ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో కనీస వసతులైన మరుగుదొడ్లు, టాయిలెట్ సౌకర్యం లేకపోవడం, క్రెచ్ సౌకర్యాలు లేకపోవడం, విశ్రాంతి గదులు లేకపోవడం వంటి అనేక సమస్యలు మహిళా కార్మికులు ఎదుర్కొంటున్నారని ఆమె తెలిపారు. అనేక ప్రభుత్వ విభాగాల్లో పర్మినెంట్ సిబ్బందితో సమానంగా పనిచేస్తున్నప్పటికీ మహిళా స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదన్నారు. వీటన్నింటినీ చర్చించి పరిష్కారం కోసం ఆందోళనలు చేపట్టేందుకు జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ కె.ధనలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలోని వివిధరంగాల్లో పనిచేస్తున్న శ్రామిక మహిళలంతా ఈ సదస్సుకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సు 12వ తేదీ ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఏలూరు కొత్త బస్టాండ్ వద్ద గల సిఐటియు జిల్లా కార్యాలయంలో జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులో శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు చర్చించి, తీర్మానాలు చేసి భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలు రూపొందిస్తామని ఆమె తెలిపారు.

ఆర్థిక నిర్వహణ పాలసీపై అవగాహన

ముసునూరు: మండల సామాఖ్యల ఆర్థిక నిర్వహణ పాలసీ వివరాలపై ప్రతిఒక్కరూ అవగాహన కల్గి వుండాలని మండల ఏపిఎం కుంటంబాబు అన్నారు. బుధవారం మండలంలోని వైఎస్ఆర్ క్రాంతి పథకం కార్యాలయంలో మండలంలోని 16 గ్రామాల ఎంఎస్, ఇఒలు అందించే సేవలు, ఆర్థిక సేవలు, ఆర్థిక నిర్వహణ, వార్షిక ప్రణాళిక తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.

సబ్‌ఛానల్‌కు మరమ్మతులు చేయాలి : టిడిపి

ముసునూరు: కొత్త ప్రాజెక్టులు కట్టడం ఏమోగాని దెబ్బతిన్న వాటిని కనీసం మరమ్మతులు కూడా చేయలేని ఈ ప్రభుత్వం రైతు సమస్యలు ఏం చేస్తుందని నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి, మాజీ ఎంఎల్ఎ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు విమర్శించారు. నేటికైనా కనీసం మరమ్మతులు కూడా చేయకుండా వైసిపి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో సబ్ ఛానల్ ద్వారా ఐబీవే, వేల్పుచర్ల గ్రామాలలో దాదాపు 5వేల ఎకరాల్లో సాగు భూమికి నీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. సబ్ ఛానల్ తక్షణ మరమ్మతులు చేయాలని ఈ సందర్భంగా ముద్దరబోయిన సెల్ఫీ చాలెంజ్‌తో డిమాండ్ చేశారు.

రోగికి టిడిపి సాయం

ముసునూరు: అనారోగ్యంతో బాధపడుతున్న పల్లి రవివర్మకు టిడిపి నాయకులు చేయూతను అందించారు. ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త పల్లి రవి గత కొంతకాలంగా మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్నారు. టిడిపి నాయకులు బొట్టు వంశీ రూ.లక్ష విరాళం అందించగా, నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి మాజీ ఎంఎల్ఎ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు సదరు చెక్కును బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కందుల పిచ్చయ్య, అధ్యక్షులు కాటేపల్లి ప్రసాద్, మాజీ జెడ్‌పిటిసి చిలుకూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు బిజెపి సహాయం

పోలవరం: అగ్నిప్రమాదంలో ఇల్లు కాలిపోవడంతో, కుటుంబం మొత్తం రోడ్డున పడటం చాలా బాధాకరమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కరిబండి నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం బిజెపి నాయకులతో కలసి ఎల్లంపేట గ్రామంలో అగ్నిప్రమాదంలో ఇళ్ళు కోల్పోయిన చిక్కాల వీరాజు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం తరుపున అధికారులతో మాట్లాడి ప్రధానమంత్రి ఆవాస యోజనలో భాగంగా గృహం మంజూరు చేసేవిధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈయన వెంట పోలవరం అసెంబ్లీ కన్వీనర్ చావ్రాతి ప్రసాద్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొరగం వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

బర్రింకలపాడులో.. రహదారి వివాదం

జీలుగుమిల్లి: మండలంలోని తాటియాకులగూడెం పంచాయతీ ఉదయ భాస్కర్ కాలనీలో స్మశాన వాటికకు, పొలాలకు వెళ్లేందుకు రహదారి సరిగ్గా లేకపోవడంతో గ్రామస్తులు ఉపాధి హామీ చట్టంలో దరఖాస్తు పెట్టగా గత రెండు నెలల క్రితం 1400 మీటర్ల మేర నాలుగు వారాలపాటు పని చేసి, మట్టి రహదారి నిర్మాణాన్ని చేపట్టారు. అందులో 200 మీటర్లు వాడపల్లి నిర్వాసితులకు కేటాయించిన భూమిలో పడటంతో నిర్వాసిత రైతులు కొంతమంది బుధవారం వెళ్లి తమకు కేటాయించిన భూమిలో సంప్రదించకుండా రహదారి నిర్మాణం చేపట్టారని జెసిబితో ధ్వంసం చేశారు. స్థానిక గ్రామస్తులు వెళ్లి వారిని అడ్డుకొని రైతులను, నిర్వాసితులను పిలిపించి మధ్యవర్తులను చెప్పడంతో వాళ్లు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఉపాధి హామీ నిధులను నిర్వాసిత భూమిలో రహదారి వేసి నాలుగు లక్షల మేర నిధులను దుర్వినియోగం చేశారని స్థానిక గిరిజన సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు.

అడ్డగోలుగా మట్టి అక్రమ రవాణా

జంగారెడ్డిగూడెం: పట్టణంలో అక్రమ మట్టి రవాణా అడ్డగోలుగా సాగుతుందని స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం పట్టణ ప్రధాన రహదారులలో మట్టి ట్రిప్పర్‌లు అడ్డగోలుగా తిరుగడం వల్ల ప్రయాణీకుల కళ్లలో దుమ్ము పడి ఇబ్బంది పడ్డారు. ఎర్ర కాలువ జలాశయం నుంచి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి మట్టి రవాణా చేసే ముసుగులో పట్టణంలో పలుచోట్లకు అక్రమ మట్టి రవాణా జరుగుతుందని ఇప్పటికే పలు విమర్శలు, బహిరంగ ఆరోపణలు వెలువత్తాయి. అయినప్పటికీ అక్రమ మట్టి రవాణా అరికట్టడంలో రెవిన్యూ, పోలీస్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వెల్‌నెస్ సెంటర్‌కు ఫ్రిజ్ వితరణ

మండవల్లి: తాగునీటి ఇబ్బంది తొలగించేలా ఉనికిలి పిఎస్ఎస్ నిధులతో వెల్నెస్ సెంటర్‌కు ఫ్రిజ్‌ను వితరణగా అందించడం జరిగిందని పిఎసిఎస్ డైరెక్టర్ కారే వెంకటలక్ష్మి తెలిపారు. రూ.10 వేలు విలువచేసే ఫ్రిజ్‌ను బుధవారం ఆమె చేతుల మీదుగా వెల్నెస్ సెంటర్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెల్నెస్ సెంటర్‌కు వచ్చే రోగులు, ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని పిఎసిఎస్ దృష్టికి వచ్చిందన్నారు. పిఎసిఎస్ నిధులతో ఫ్రిజ్ వితరణగా అందించే విధంగా పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ నిర్ణయించిందన్నారు. దీంతో ఫ్రిజ్ అందించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యదర్శి కనుమూరు విజయలక్ష్మి, దాసరి కిషోర్ పాల్గొన్నారు.

తల్లిపాల విశిష్టతపై అవగాహన

నూజివీడు రూరల్: పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. దీనిలో భాగంగా ఐసిడిఎస్ సిడిపిఒ ఎస్‌వై.నూరానీ పాల్గొన్నారు. తల్లిపాల విశిష్టతపై గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలబాలికులకు అవగాహన కల్పించారు. బిడ్డకు తల్లిపాలను మించిన ఔషధం లేదని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

నేడు ట్రిపుల్ ఐటీ సీట్ల భర్తీకి రెండో కౌన్సెలింగ్

నూజివీడు రూరల్: నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీలలో సీట్ల భర్తీకి ఈనెల 9, 10 తేదీలలో రెండవ దశ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు అడ్మిషన్ల కన్వీనర్ ఆచార్య గోపాలరాజు తెలిపారు. నాలుగు ట్రిపుల్ ఐటీలలో కలిపి 805 సీట్లను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులందరికీ ఎస్ఎంఎస్, మెయిల్స్ ద్వారా సమాచారం అందించామని తెలిపారు. కౌన్సిలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

పాఠశాలకు బీరువా అందజేత

జంగారెడ్డిగూడెం: తాడువాయి అరుంధతి పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు దాతల సహకారంతో బీరువా సమకూరిందని ప్రధానోపాధ్యాయుడు ఆర్.నాగ దుర్గారావు తెలిపారు. బుధవారం తాడువాయి గ్రామానికి చెందిన పాపోలు సుబ్బారావు జ్ఞాపకార్థం భార్య ఈశ్వరమ్మ, కుమారుడు కోడలు రామ్మోహన్ రావు, శ్రావణి, కుమారుడు రామాంజనేయులు పాఠశాలకు బీరువా బహూకరించారు. హెచ్ఎం రామ్మోహన్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు.

నేరాలు - ఘోరాలు

కడుపు నొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నూజివీడు రూరల్: పట్టణానికి చెందిన కొండపల్లి రమేష్(41) అనే వ్యక్తి కడుపునొప్పి తాళలేక బుధవారం ఎలకల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. సమీపంలోని వారు గమనించి అందించిన సమాచారం మేరకు 108 అంబులెన్స్‌లో బాధితుడు రమేష్‌ను నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రమేష్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు ధ్రువీకరించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హోటళ్లపై దాడులు

8 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

నూజివీడు రూరల్: పట్టణంలోని హోటళ్లపై జిల్లా డిఎస్ఒ శ్రీనివాస సుబ్రహ్మణ్య సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో బుధవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డొమెస్టిక్ సిలిండర్లు వ్యాపారంలో వినియోగించడంతో 8 వంట గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని, 5 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. తమ విధులకు ఆటంకం కలిగించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

'నా భూమి - నా దేశం'లో భాగస్వామ్యం కండి : కలెక్టర్

సూరప్పగూడెంలో పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - భీమడోలు

రాష్ట్రంలో 'నా భూమి నా దేశం' పేర నిర్వహిస్తున్న కార్యక్రమాలలో అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కోరారు. భీమడోలు మండలం సూరప్పగూడెంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన 'నా భూమి నా దేశం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి సత్కరించారు. స్థానిక అమరవీరుల పేర్లు గల శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల సంస్మరణార్థం మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ప్రారంభమైన ఆజాదీకి అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత సంవత్సరం నా భూమి నా దేశం కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు ఆగస్టు 15వ తేదీ వరకూ కొనసాగుతాయన్నారు. ప్రతీ గ్రామంలో అమరవీరుల పేర్లు రాసిన శిలాఫలకాల ఆవిష్కరణ, వారికి గుర్తుగా మొక్కలు నాటడం, పంచ ప్రాణ ప్రతిజ్ఞ లు చేయించడం వంటి కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఒ రవికుమార్, భీమడోలు ఎంపిడిఒ పద్మావతి దేవి, తహశీల్దార్ ఇందిరా గాంధీ, పంచాయతీ విస్తరణాధికారి ముత్తయ్య, డిప్యూటీ తాహశీల్దార్ షంషుద్దీన్‌తో పాల్గొన్నారు.

ముసునూరు: 'నా భూమి నా దేశం' ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమాలను ప్రతిఒక్క అధికారి విజయవంతం చేయాలని ఎంపిడిఒ జి.రాణీ తెలిపారు. బుధవారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో జడ్‌పిటిసి డాక్టర్ ప్రతాప్, వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయనల ఆధ్వర్యంలో 9 నుంచి 15వ తేది వరకూ దేశనాయకులకు అంకితం, పంచప్రాణీ ప్రతిజ్ఞ, వసుధకు వందనం, వీరులకు వందనం, జాతీయ పతాక ఆవిష్కరణ, ఇలా పలు అంశాలతో కూడిన కార్యక్రమాలు గ్రామస్థాయి, మండలస్థాయిలో ఆయా పర్యవేక్షణాధికారులతో కలిసి నిర్వహించాలని కోరారు. అదేవిధంగా ఉపాధిహామి చట్టం ఇసిని మొక్కలు పంపిణీ కార్యక్రమంలో ఎటువంటి అలసత్యం వహించరాదని వైస్ ఎంపిపి నిలదీశారు. మండలంలోని 16 గ్రామాలకు ప్రత్యేక పర్యవేక్షణాధికారిని నియమించగా వారిలో పశువైద్యాధికారి రాకపోవడం గమనార్హం.

పోలవరం: 'నా భూమి నా దేశం', నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమంను సర్పంచిల అధ్యక్షతన పోలవరం మండలం గూటాల, పోలవరం, పాత పట్టిసీమ, కొత్త పట్టిసీమ, ప్రగడపల్లి, జిల్లెల్లగూడెం, ఇటుకలకోట, వింజరం, గడ్డపల్లి మొదలగు పంచాయతీలలో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏలూరు జిల్లా ఎంపిపి సంఘం అధ్యక్షులు, పోలవరం ఎంపిపి సంకర వెంకటరెడ్డి, ఎంపిటిసిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛమైన గాలి, నీరు, సారవంతమైన నేలను భావితరాలకు అందిద్దాం, పుడమి తల్లిని కాపాడుదాం అంటూ ప్రతిజ్ఞ చేశారు. స్వాతంత్ర్యం కోసం, మాతృభూమి రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీరులకు వందనం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచిలు మాట్లాడుతూ జీవితంలో ప్రతిరోజూ, ప్రతి క్షణం, మన శరీరంలోని ప్రతి అణువు మాతృభూమి కోసం జీవించాలని అదే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచిలు, సచివాలయం సిబ్బంది, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, వాలంటీర్‌లు, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

చింతలపూడి: ప్రజలలో దేశ భక్తిని పెంపొందించేందుకు, వారిని ఉత్తేజపరిచేందుకు 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' లో భాగంగా 'నా మట్టి నా దేశం', నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాన్ని మండలంలో అన్ని గ్రామాలలో ఈ నెల 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ నిర్వహించడం జరుగుతుందని చింతలపూడి ఎంపిపి రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శివరామకృష్ణ, ఎంపిడిఒ మురళీకృష్ణ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్ పాల్గొన్నారు.

నేడు సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లా క్షయ నివారణ అధికారి వారి కార్యాలయ పరిధిలో ఎన్‌హెచ్ఎం, ఎన్‌టిఇపి స్కీంలో సీనియర్ ట్రీట్మెంట్ సూపర్ వైజర్స్(3), ట్యూబర్ కులోసిస్(క్షయ), హెల్త్ విజటర్(1), ల్యాబ్ టెక్నీషియన్(2), పోస్టులకు సంబంధించి అభ్యర్థుల అప్లికేషన్స్ పరిశీలించిన పిదప ఫైనల్ మెరిట్ నుంచి అర్హతగల అభ్యర్థిని ఎంపిక చేయటం జరిగిందని జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టిబి అధికారి జి.రత్నకుమారి తెలియజేశారు. శ్రీయుత జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు మేరకు ఎంపిక కాబడిన అభ్యర్థులు 10వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి వారి కార్యాలయము, ఏలూరు నందు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్స్ అనగా ఎడ్యుకేషనల్, టెక్నికల్ క్వాలిఫికేషన్స్, 4 వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ స్టడీ సర్టిఫికెట్స్, క్యాస్ట్ సర్టిఫికెట్, సర్వీస్ సర్టిఫికెట్స్, ఒరిజినల్స్‌తో హాజరు కావల్సిందిగా తెలియజేశారు. ఫైనల్, సెలెక్షన్స్ లిస్ట్ జిల్లా వైట్ సైట్‌లో పొందుపరచడమైనదని తెలిపారు. వివరాలకు westgodavari.ap.gov.in, eluru.ap.gov.in సందర్శించాలని తెలిపారు.

13 మంది తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్‌క్రాస్ తలసేమియా భవనంలో 13 మంది తలసేమియా చిన్నారులకు బుధవారం రక్తమార్పిడి నిర్వహించినట్లు జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ బివి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతినెలా తలసేమియా చిన్నారులకు పెన్షన్ కింద రూ.10వేలు ఇస్తున్నప్పటికీ, రక్తదాతల కొరత వలన రక్తమార్పిడికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.తలసేమియా చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులకు 30 మందికి ఉచిత భోజనం ఏర్పాటు చేసిన దాత కూచిపూడి తనుజకి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేసిన దాత లైన్స్ క్లబ్ సభ్యురాలు పద్మజకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి బి.బెన్నీ, డాక్టర్ ఆర్ఎస్ఆర్‌కె వరప్రసాదరావు, మానవత సభ్యులు రత్నాకర్ రావు, ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ముదినేపల్లి: మండలంలో త్వరలో జరగనున్న వణుదుర్రు గ్రామ పంచాయతీ సర్పంచి ఎన్నిక (ఎస్‌సి జనరల్), పెయ్యేరు 2వ వార్డు (ఎస్‌సి జనరల్) ఎన్నికకు ఈనెల 19వ తేదిన ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ఇంఛార్జి ఎంపిడిఒ కె.రమణబాబు, ఆయా గ్రామాల్లో పర్యటించి పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. నామినేషన్ల స్వీకరణ గడువు నేటితో ముగియనుంది. ఈనేపథ్యంలో పెయ్యేరు, వణుదుర్రు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను రమణబాబు పరిశీలించారు. ఆయన వెంట ఇంఛార్జి ఇఒపిఆర్‌డి సారథి, కార్యదర్శి రమేష్ ఉన్నారు.

కమిషనర్ ఆదేశాలతోనే టెండర్ ప్రక్రియ

నూజివీడు రూరల్: గొల్లపల్లి గ్రామంలోని రామకృష్ణ పబ్లిక్ ట్రస్టు భూముల కౌలు వేలం ప్రక్రియ కమిషనర్ ఆదేశాలతోనే కొనసాగిస్తున్నట్లు ఎండోమెంట్ జాయింట్ కమిషనర్ సురేష్ బాబు స్పష్టం చేశారు. స్థానిక రఘునాథ స్వామి వారి ఆలయ కార్యాలయంలో ఆయన బుధవారం మాట్లాడుతూ ట్రస్టు భూముల వ్యవహారం కోర్టులో ఉన్న నేపథ్యంలో టెండర్ల ప్రక్రియ కమీషనర్ నిర్వహిస్తారని తెలిపారు. దీనిలో ఏ విధమైన ఆరోపణలకు తావు లేదని ఆయన అన్నారు.

రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైన గొల్లపల్లి విద్యార్థులు

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

గొల్లపల్లి గ్రామంలోని జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం పొట్లూరి రాధికా రాణి తెలిపారు. విజయవాడ గుణదలలో నిర్వహించిన జిల్లా జూనియర్ బాల బాలికల ఫెన్సింగ్ జట్ల ఎంపికలో ఐఉగ్ర, పి.నిఖిల్ కుమార్ ఎంపికైనట్లు పేర్కొన్నారు. వీరు ఆగస్టు 12, 13 తేదీలలో భీమవరంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

దాతల సహకారం అభినందనీయం

విద్యార్థులకు ఆర్‌టిసి బస్సు పాసులు పంపిణీ

ప్రజాశక్తి - భీమడోలు

పూళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో విద్యా వ్యాప్తికి దాతలు అందజేస్తున్న సహాయ సహకారాలు అభినందనీయమని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భువనేశ్వర్ కుమార్, గ్రామ సర్పంచి దాయం సుజాత ప్రసాద్ తెలిపారు. పాఠశాలకు దూరప్రాంతం నుంచి వచ్చే 160 మంది విద్యార్థుల సౌకర్యార్థం తాడేపల్లిగూడెం ఆర్‌టిసి డిపో మేనేజర్ వైఎస్ఆర్ మూర్తి సహకారంతో ఆర్‌టిసి బస్సు పాసుల పంపిణీ కార్యక్రమం పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఆర్‌టిసి బస్సు పాసుల ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని పూళ్ళ సొసైటీ అధ్యక్షులు కందులపాటి శ్రీనివాసరావు సమకూర్చారు. 2017 వ సంవత్సరం నుంచి ప్రస్తుత విద్యా సంవత్సరం వరకూ ప్రతి సంవత్సరం ఆర్‌టిసి బస్సు పాసుల ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ, రానున్న కాలంలో సైతం దీనిని కొనసాగించేందుకు హామీ ఇచ్చిన దాత కందులపాటి శ్రీనివాసరావుకు ఆర్‌టిసి డిపో యాజమాన్యం తరపున డిపో మేనేజర్ మెమెంటు ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జి.కృష్ణ చైతన్య, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు విద్యార్థుల కృతజ్ఞతలు

ఏలూరు: పెదవేగిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో కలుషిత ఆహారం కారణంగా అనారోగ్యానికి గురై, కోలుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం ఏలూరులో జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ వ్యక్తిగత శ్రద్ధ తీసుకున్న కారణంగా తమకు సకాలంలో మెరుగైన వైద్యం లభించిందని కావున తాము ప్రాణాపాయం నుంచి బయటపడ్డామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి తమ పిల్లలకు వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకున్నారని తెలియజేశారు.

పలు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - భీమడోలు

పొలసానిపల్లి 12వ వార్డు సభ్యుని ఉపఎన్నికల సందర్భంగా బుధవారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయని స్టేజి-1 అధికారి ఎ.జీవనసంధ్య తెలిపారు. బొద్దాని ప్రసాద్, బొద్దాని పెద్దిరాజు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్‌దారులతో పాటు సర్పంచి షేక్ రహీమా బేగంహసేన, ఎంపిటిసి ఎ.దేవీ నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

మండవల్లి: మండలంలోని సింగనపూడి ఒకటో వార్డు సభ్యుని ఎనికకు సంబంధించి వడుపు సునీత బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటివరకూ ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలైందని తెలిపారు.

కలిదిండి : కలిదిండి పంచాయతీ పరిధిలోని 14వ వార్డుకు రెండు నామినేషన్లు దాఖలైనట్లు స్టేజ్ - 1 అధికారి జె.శ్రీనివాస్ తెలిపారు. ఈ వార్డు జనరల్ మహిళకు కేటాయించగా పెన్నెంటి పేరంటాళ్లు, పువ్వల నాగలక్ష్మి నామినేషన్లు దాఖలు చేశారన్నారు.

రెండవ రోజు నామినేషన్ నిల్

జంగారెడ్డిగూడెం: శ్రీనివాసపురం గ్రామపంచాయతీ సర్పంచి పోటీకి రెండవ రోజు కూడా నామినేషన్ దాఖలు కాలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సురేష్ తెలిపారు. బుధవారం శ్రీనివాసపురం సర్పంచి పదవి ఎన్నిక నేపథ్యంలో నామినేషన్లు ఒకటి కూడా స్వీకరించలేదన్నారు. శ్రీనివాసపురం సర్పంచి యడ్లపల్లి దుర్గారావు మృతి చెందడంతో ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేశారు.

స్థానికుల చొరవతో అప్రోచ్ రోడ్డు అభివృద్ధి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

పట్టణపాలెం, జల్లేరు కాలువ దాటేందుకు స్థానికులు చొరవచేసి అప్రోచ్ రోడ్డును బాగు చేయించారు. ఇటీవల కురిసిన వర్షాలకు జల్లేరుపై ఏర్పాటు చేసిన అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో బుధవారం కనీసం ద్విచక్ర వాహనదారులు రాకపోకలకు వీలు పడే విధంగా గ్రామస్తులు మట్టిని పోయించి, అప్రోచ్ రోడ్డును బాగు చేయించారు.

వంతెననిర్మాణం వెంటనే చేపట్టాలి : కెవిపిఎస్

పట్టణపాలెం వంతెన నిర్మాణం వేగవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ డిమాండ్ చేశారు. జల్లేరు వాగుపై వంతెన నిర్మాణం ప్రారంభించి ఐదేళ్లు గడుస్తున్న నేటికీ పూర్తి చేయకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.

పలువురు విద్యార్థులకు అస్వస్థత

ప్రజాశక్తి - ముదినేపల్లి

వడదెబ్బతో పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన బుధవారం మండలంలోని వడాలిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే వడాలి జడ్‌పి హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థినులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థినులకు ఆటల పోటీలు నిర్వహించారు. జగన్నాథ స్వామివారి గుడి ఆవరణంలో ఆటలు నిర్వహించారు. అనంతరం స్కూల్‌కు చేరుకున్న విద్యార్థినులకు తలనొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలతో ఆరుగురు విద్యార్థినులు అస్వస్థతకు లోనైయారు. వెంటనే స్పందించిన స్కూల్ హెచ్ఎం వి.ప్రభుదాస్ హుటాహూటిన విద్యార్థినులను ఆటోలో ముదినేపల్లిలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తీసుకు వచ్చి చికిత్స చేయించారు. ముదినేపల్లి పర్యటనలో ఉన్న ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు ఈవిషయం తెలుసుకుని వెంటనే నాయకులతో కలిసి ఆసుపత్రికి వచ్చి విద్యార్థినులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ మనోజ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎండలో ఆటలు ఆడడం కారణంగా విద్యార్థినులు వడదెబ్బకు లోనైనట్లు వైద్యులు తెలిపారు.

నా భూమి-నా దేశం శిలాఫలకం ఆవిష్కరణ

ప్రజాశక్తి - ముదినేపల్లి

ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా బుధవారం ముదినేపల్లి సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు పాల్గొని 'నా భూమి నా దేశం' శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృ భూమికి, త్యాగధనులకి ఈదేశం ఎప్పుడూ రుణపడి ఉంటుందని ఎంఎల్ఎ నాగేశ్వరరావు తెలిపారు. అనంతరం పంచ్ ప్రాణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, గంటా సంధ్య, ఇంఛార్జి ఎంపిడిఒ రమణబాబు, గ్రామ సర్పంచి నిమ్మగడ్డ కైకమ్మ, ఎంపిటిసి కోటయ్య, పంచాయతీ కార్యదర్శి సారధి, పార్టీ నాయకులు నిమ్మగడ్డ బిక్షాలు, కె.సత్యనారాయణ, కె.నాని, వీఆర్‌ఒలు మధుసూధనరావు, ఖాలీల్, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళ ఫోన్‌తో.. పోలీసులు అలెర్ట్

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

బుధవారం తెల్లవారుజామున తనకు ఆపద ఉందని, భయంగా ఉందని, తనను రక్షించాలని పోలీసులకు మహిళ ఫోన్ చేయడంతో వెంటనే స్పందించిన పోలీసులు ఆమె ఇంటికి వెళ్లి ఆమెను రెస్క్యూ చేసిన ఘటన ఏలూరు నగరంలో చోటుచేసుకుంది. వివరాలకు వెళ్తే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శాంతినగర్‌లోని ఓ అపార్టుమెంటు ఫ్లాట్‌లో 40 సంవత్సరాల మహిళ, 14 సంవత్సరాలు ఆమె కుమార్తె ఉంటున్నారు. ఆమె భర్త హైదరాబాదు వెళ్లారు. 12.30 నిమిషాలకు ఎవరో తలుపులు కొడుతున్నట్లుగా శబ్దాలు రావటంతో వాళ్ళ భయభ్రాంతులకు గురైయ్యారు. దీంతో 100కు, ఇరుగుపొరుగు వారికి ఫోను చేయటంతో పోలీసులు, స్థానికులు ప్లాట్ వద్దకు చేరుకున్నారు. గదులన్నీ పరిశీలించి ఎవరూలేరని భయపడాల్సిన పనిలేదని తెలిపారు. సమాచారం అందించగానే నిమిషాల వ్యవధిలో అక్కడకు చేరుకున్న పోలీసులను స్థానికులు అభినందించారు. బుధవారం ఘటన జరిగిన అపార్టుమెంటు వద్ద త్రీటౌను సీఐ శివాజీ బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఎవరూ భయపడవల్సిన పనిలేదని వారికి ధైర్యం చెప్పారు. అపార్ట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

భవిత కేంద్రంలో మహేష్‌బాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - భీమడోలు

మండలంలోని పలు గ్రామాలలో సినీనటుడు మహేష్‌బాబు జన్మదిన కార్యక్రమాన్ని ఆయన అభిమానులు బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా వడ్లపట్ల, నరెడ్లగూడెం గ్రామాలకు చెందిన మహేష్‌బాబు అభిమానులు కొండా బత్తుల కొండయ్య ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు విద్యాబోధన చేస్తున్న భీమడోలు భవిత కేంద్రం వేదికగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత విభిన్న ప్రతిభావంతుల సమక్షంలో వారి భాగస్వామ్యంతో కేకును కట్ చేశారు. మిఠాయిలు పంపిణీ చేపట్టారు. భవిత కేంద్రపు విద్యార్థులతో సహపంక్తి భోజనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవితా కేంద్రం ఐఇఆర్‌టి ఉపాధ్యాయురాలు రత్నకుమారి, ఎ.చుక్కన్న, ఎం.ఎలీషా పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

GUBBALA NAGARJUNA అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు ది.23-03-2021న U8127454 నెంబరు గల పాస్‌పోర్టు మంజూరుచేసారు. సదరు పాస్‌పోర్టు జిరాక్స్ కాపీలు తీయించుకునేందుకు ది.29-2-2023న నరసాపురం పట్టణం, మెయిన్‌రోడ్‌కు వెళ్తుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. గాన, నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు అందించగలరని కోరుతున్నాను.

GUBBALA NAGARJUNA
S/o. Gubbala Suryanarayana
D.No. 4-220, Peethanivari merka
Yarramsettivari palem, Narasapuram (M)
West Godavari Dist, A.P.

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు అయిన నాగరాజు శ్రీనివాసరాజు, s/o. సీతారామరాజు, కొండలరావుపాలెం, పెదవేగి వారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయు బహిరంగ ప్రకటన ఏమనగా నా క్లయింటు పేరున గల నెం. 3071/2007, 3072/2007ల్లు రెండు ఒరిజినల్ దస్తావేజులను ది.26-7-2023వ తేదీన సుమారు ఉదయం గం.10-00ల సమయంలో జిరాక్స్ తీయించుకొను నిమిత్తం నా క్లయింటు వారి ఇంటివద్ద నుండి పెదవేగి వెళ్ళుచుండగా మార్గం మధ్యలో ఎచ్చటనో పడిపోయినవి. సదరు రెండు ఒరిజినల్ క్రయ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కి తెలియపర్చగలరు.

T.V. Viswanadham, Advocate, Eluru
Cell : 9441040029

PUBLIC NOTICE

1. నా క్లయింటు ఏలూరు జిల్లా, నిడమర్రు మండలం, అడవికొలను గ్రామస్తులు డో.నెం. 4-313, **మురకాటి శ్రీను,** S/o. భైరాగి అను వారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది.

నా క్లయింటు అడవికొలను గ్రామం, R.S. No. 845/1 లో చ॥గ॥ య. 0.03 సెంట్లులో ఆర్‌సిసి బిల్డింగ్ సగ భాగం (దక్షిణం వైపు) 72.6 చ॥గ॥లు ఆస్తి రిజిష్టర్డ్ ది. 27-06-2020, డాక్యుమెంట్ నెం. 2636/2020, మురకాటి రామరాజు, మురకాటి శ్రీను మరియు మురకాటి రవణమ్మ ఆస్తిని రెండు భాగాలుగా పంచుకున్నారు. ఈ ఆస్తి ఒరిజినల్‌గా (లేటు) మురకాటి చిన అప్పన్న, S/o. భైరాగి అను వారు 1650/1982 ఈ డాక్యుమెంట్ ద్వారా మద్దాల రామారావు, S/o. అక్కయ్య అను వారి నుండి కొనుగోలు చేసారు. మురకాటి చిన అప్పన్న గారు వారి భార్య నరసమ్మ మరియు కొడుకు మురకాటి భైరాగి గారి మరణానంతరం ఈ ఆస్తిని పంచుకోవడం జరిగినది. వీరు మరణించినట్లుగా పంచాయతీలో నమోదు చేయకపోవడం వల్ల నాన్ అవైలబులిటి సర్టిఫికెట్స్ ఈనెల 04-08-2023వ తేదీన సంబంధిత గ్రామపంచాయతీ అడవికొలను ద్వారా పొందడం జరిగింది.

కావున ఎవరైనా (లేటు) మురకాటి చిన అప్పన్న గారికి వారసులుగా ఉన్నట్లయితే (పైన తెలిపినవారు కాకుండా) దయచేసి ఈ ఆస్తికి సంబంధించి ముందుకు వచ్చి వారి అభ్యంతరాలు ఏడు రోజులు వ్యవధిలో తెలియజేయవలసినదిగా కోరుచున్నాము. లేనియెడల ఎవరికీ అభ్యంతరాలు లేవని గుర్తించిన తదుపరి మా క్లయింటు పైన తెలిపిన వారికి లోను జారీ చేసిన తదుపరి వచ్చే అభ్యంతరాలకు మా క్లయింటు బాధ్యులు కారని యావన్మందికి తెలియజేయడమైనది.

ఆస్తి వివరం 'ఎ' షెడ్యూలు

1. ఏలూరు జిల్లా, నిడమర్రు మండలం, గణపవరం సబ్ డిలో చేరిన అడవికొలను మేజరు గ్రామపంచాయతీ ఏరియాలోని అడవికొలను గ్రామం తాలూకు రి.స. నెం. 845/1, య. 0.03 ట్లులో దక్షిణం వైపు య. 0-01 1/2ట్లు లేక చ॥గ॥ 72.6 స్థలమున్నూ అందలి డోర్ నెం. 4-217ఎ గల ఆర్‌సిసి బిల్డింగ్‌లో దక్షిణం వైపు వాటాకు హద్దులు.

తూర్పు: పూర్వం రుంకాల రామారావు, ప్రస్తుతం కట్టమంచి సన్యాసి గారి స్థలం అ. 13.00లు. **దక్షిణం:** కట్టమంచి సన్యాసి గారి స్థలం అ. 50-04 అంగుళాలు. **పడమర:** 20 లింకులు వెడల్పు గల పంచాయతీ రోడ్డు అ. 13-00లు. **ఉత్తరం:** యిందలి 'బి' షెడ్యూలు ఆస్తి అ. 50.04 అంగుళాలు.

పమ్మి వి.నాగ వీరభద్రుడు
అడ్వకేట్, తాడేపల్లిగూడెం
ప॥గో॥జిల్లా, సెల్: 7702311197

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
0.S.NO.1400 OF 2023

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Senior Manager (Law)
...Plaintiff

And

Sri Yendapalli Vamsidhar, father's name not known to plaintiff, aged about 46 years,Occ ; Associate profesar,Swaranadhara College Of Engg&tech, R/o 14-10-8, Anil Nivas, Roypeta, Narspur-534275 W.G
...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.5,14,884 .77Ps. (Rupees Five Lakh Fourteen Thousand Eight Hundred Eighty Four and Seventy Seven Paise only) together with subsequent interest @2.95% per month com pounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to 04-10-2023 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICTAT::HAYATHNAGAR
O.S.No. **804** OF **2021**

BETWEEN:-
GundaRamulu ...Plaintiff
AND
TummalaVeeraVenkataBala GangadharaTilak & Another ....Defendants

To,
D-1.
TummalaVeeraVenkataBalaGangadharaTilak, S/o.T. NageshwaraRao, Aged about 40 Years,Occ: Private Service, R/o. Polangi (PO),Vundrajavaram, Tanuku (Tq),West Godavari District, A.P .

The plaintiff herein had filed the above suit for Declaration of title & Consequential Injunction & declareRegd.Sale Deed as null and void not binding on plaintiffin respect of suit schedule property against the defendants including you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 30.08.2023 at 10.30 a.m. Therefore you may appear before the Hon'ble Court either personally of through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.

Hence this notice
[BY ORDER OF THE COURT]
Sd/-
M/s. N. PANDU,
Advocate.
ShobanagarColony, Turkayamjal,
Rangareddy District.

PUBLIC NOTICE

This Public Notice is given on the instructions of my client **MURAKATI SRINU,** S/o. **BHAIRAGI** of Adavikolanu Village, Nidamarru Mandalam, Eluru District, A.P.,

That my client has acquired the below mentioned schedule property under a Regd. Partition **Deed 2636/2020, dated 27-06-2020** executed among by 1. Murakati Ravanamma, W/o. Bhairagi, 2. Murakati Srinu, S/o. Bhairagi, 3. Murakati Ramaraju, S/o. China Appanna from the Link Document 1650/1982, Regd at Ganapavaram SRO originally the property belonged to Murakati China Appanna, S/o. Bhairagi later Murakati China Appanna died intestate and his wife Narasamma also died, his Son Bhairagi was also died. None of the deaths were Registered non availability certificates were collected from Respective Gram Panchayathi, Adavikolanu on 04-08-2023. In the said Partition Murakati Ravanamma, W/o. Bhairagi and her son Srinu got 'A' Schedule Property. Therefore this public notice is issued to all that anybody belongs to Murakati China Appanna family has any claims over schedule property come ford with documentary proof within 7 days from the date of notice to the undersigned. Else her shall be deemed that there are no claims or objections over the schedule property and the transaction will be processed with.

DOCUMENT 'A' SCHEDULE

Eluru Dist., Ganapavaram Registration Sub District, Nidamarru Mandal, Adavikolanu Village in R.S. No. 845/1 in that Ac. 0.03 cents in that together in side 72.6 sq.yards RCC Building, southern side portion D.No. 4-277A is bounded by:

EAST: Previously Tankala Rama Rao site present Kottamanchi Sanyasi Site 13 feet.
SOUTH: Site of Kottamanchi Sanyasi 50.4 feet.
WEST: 20 feet width Panchayat Road 13 feet.
NORTH: B Schedule property 50.4 feet.

PAMMI V.NAGA VEERABHADRUDU
Advocate, Tadepalligudem
W.G.Dist., Cell: 7702311197